# Bratuku SukhamayyEnura

Singer: Vijaya Vipanchi

## TELUGU

బ్రతుకు సుఖమయ్యేనురా

ఈ భూమి బిడ్డలం హిందువులమందరం కష్ట సుఖములలోన కలసి మెలసుంటుంటే

బ్రతుకు సుఖమయ్యేనురా బంగారు కలలన్ని పండేనురా

||బ్రతుకు సుఖమయ్యేనురా||

ఉన్నోడు లేనోడు అన్న తేడా లేక అమ్మ ఒడి లో బిడ్డలాటాడుకొన్నట్లు

ఒక తీగ పువ్వులై ఒక పాట మాటలై కష్ట సుఖములలోన కలసిమెలసుంటుంటే

||బ్రతుకు సుఖమయ్యేనురా||

కులము ఏదైనాను కోరేది మోక్షమే కులముకై మనకేల కాకి మూకల గోల

బ్రతికున్న మూణ్ణాళ్ళు పదిమంది బంధువై కష్ట సుఖములలోన కలసిమెలసుంటుంటే

||బ్రతుకు సుఖమయ్యేనురా||

శృతిలేని పాటలా మతిలేని మాటలా ఎంత గొంతెత్తితే ఏమి లాభమ్మురా

నీటి చుక్కల్లాగ కాటి పువ్వుల్లాగ నశియించి పోకుండ నలుగురితో కలిసుంటే

||బ్రతుకు సుఖమయ్యేనురా||

Generated by Vijayavipanchi